క్లుప్తంగా

ఘనంగా మంచిరెడ్డి జన్మదిన వేడుకలు



పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆయన కుటుంబీకులు

ఇబ్రహీంపట్నం: మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మంచిరెడ్డి సతీమణి ముకుంద, కుమారుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కిషన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు, పలువురు నాయకులు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న శ్రీరాములు యాదవ్

తుక్కుగూడ: తుక్కుగూడ పురపాలిక పరిధిలోని రావిర్యాల గ్రామంలో రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో నూతనంగా శ్రీ రామాలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను శుక్రవారం బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ప్రారంభించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

15న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నెల 15న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని లయన్ ఆమనగల్లు అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్‌ఓ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేస్తామన్నారు. అవసరమైన వారికి నేత్ర శస్త్ర చికిత్స చేయిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కంటి సమస్య ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించారు.

నేటి నుంచి బ్యాడ్మింటన్ టోర్నీ

ఆమనగల్లు: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం నుంచి 14వ తేదీ వరకు మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని బ్యాడ్మింటన్ ఆమనగల్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. టోర్నీలో జట్లు పాల్గొనాలని సూచించారు.

నేడు భజన పోటీలు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 12న వివిధ భజన మండలిలకు భజన పోటీలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా.. ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో హనుమాన్ యజ్ఞం జరపనున్నట్లు వెల్లడించారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠాపనలో మాజీ మేయర్ తదితరులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్‌లోని మిధాని టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాముగౌడ్, గిరిముదిరాజ్, చింటూ,ఆంజనేయులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించండి

బడంగ్‌పేట్: అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బొల్లపల్లి కుమార్ కోరారు. శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల14న నిర్వహించే జయంతిని పురస్కరించుని అంబేడ్కర్ విగ్రహాన్ని అలంకరించాలని, అభిమానులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. అన్ని పార్టీల నేతలను ఆహ్వానించాలన్నారు. ఎస్సీ రైట్స్ ప్రొటక్షన్ బీఎంసీ అధ్యక్షుడు అర్జున్, వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఆమనగల్లు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ తదితరులు



ఇబ్రహీంపట్నం: జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నేతలు

పూలే మార్గం స్ఫూర్తిదాయకం

సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జీవితం ఆదర్శనీయం. ఆయన సేవలు స్ఫూర్తిదాయకం. మహనీయులు చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు సూచించారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: పూలే విగ్రహానికి నివాళి అర్పిస్తున్న యువజన సంఘాలు



మాడ్గులలో.. సీఐటీయూ నాయకులు



తుర్కయంజాల్‌లో..



మంచాల: జాపాలలో..



కడ్తాల్: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



ఇబ్రహీంపట్నం: గురుకుల పాఠశాలలో.. పీఆర్టీయూ నాయకులు



ఇబ్రహీంపట్నం: ముకునూర్ ప్రభుత్వ పాఠశాలలో..



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలో..



ఇబ్రహీంపట్నం రూరల్: ఉప్పరిగూడలో..

రైతాంగ పోరాటాలకు సన్నద్ధం కావాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూద్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ఏఐకేఎస్ ఆవిర్భావ స్ఫూర్తితో కేంద్రం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై సమరశీల రైతాంగ పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ.. 1936 ఏప్రిల్ 11న లక్నోలో ఏర్పడిన ఆల్ ఇండియా కిసాన్ సభ.. ఒకవైపు బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి, మరోవైపు జమీందారులకు, జాగీర్దారులకు వ్యతిరేకంగా రైతుల సమస్యలపై పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. పేదలు సాగు చేసే భూములపై వారికే హక్కు ఉండాలని, కౌలు రేట్లు తగ్గించాలని, కనీస



జెండా ఆవిష్కరిస్తున్న మధుసూదన్‌రెడ్డి

మద్దతు ధర అమలు చేయాలన్న డిమాండ్లతో ఉద్యమాలను కిసాన్ సభ కొనసాగించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో నేడు కేంద్రం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలయ్య, రావుల జంగయ్య, తావు నాయక్, బి.సామెల్, ఆంజనేయులు, శ్రీశైలం, బుగ్గరాములు, ఎల్లేష్ పాల్గొన్నారు.

ముస్లింల ఆస్తులు కొల్లగొట్టేందుకే బిల్లు



నిరసన తెలుపుతున్న ముస్లింలు

పహాడీషరీఫ్: ముస్లింల ఆస్తులు కొల్లగొట్టేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తెచ్చిందని ముస్లింలు ఆరోపించారు. బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉజ్మా షాకీర్ ఆధ్వర్యంలో శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీలో ముస్లింలు భారీ నిరసన ర్యాలీ తీశారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. వెంటనే వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ల పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు కొనసాగింది.

రజతోత్సవ సభకు తరలిరండి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల పరిధి ఎలిమినేడులో 'చలో వరంగల్' వాలపోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ నేతృత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కనీసం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. అందుకే ప్రభుత్వాన్ని నిలదీయడం కోస ఈ నెల 27న వరంగల్‌లో సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

మండల అధ్యక్షుడు చీరాల రమేష్, కొప్పు జంగయ్య, కిషన్‌గౌడ్, రమేష్‌గౌడ్, బుగ్గరాములు, అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు మంద సురేష్, కంభాలపల్లి భరత్‌కుమార్, యాచారం రవీందర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కేంద్రం



తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం నాయకులు

ముస్లిం కమిటీ అధ్యక్షుడు ఫరీద్

మహేశ్వరం: ముస్లింలపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ముస్లిం మహేశ్వరం కమిటీ అధ్యక్షుడు ఎంఏ.ఫరీద్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ తీశారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడంతో పాటు.. తహసీల్దార్ సైదులుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని విమర్శించారు. కుల, మత విద్వేషాలు సృష్టిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్రలు చేస్తుందని అనుమానం వ్యక్తంచేశారు. సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత గురువు సయ్యద్ అహ్మద్, కమిటీ నాయకులు మహ్మద్ అబ్దుల్ సమీర్, మహ్మద్ మోసీన్ ఖాన్, అజం, సయ్యద్ షకీల్ అలీ, సయ్యద్ అదిల్ అలీ, హాజీబాబా, అలీ బవజీర్, సలీంఖాన్, అహ్మద్, ముస్తాక్ ఖాద్రీ, దస్తగీర్, రిజ్వాన్ పలువురు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయాలను వివరించండి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: కాంగ్రెస్ ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వంపై విపక్షాలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. నగరంలోని తన నివాసంలో శుక్రవారం జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడురు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, జగన్, రాంచందర్, వెంకట్‌రెడ్డి, నగేశ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

ఆమనగల్లు: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్ఐ వెంకటేశ్, తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో సీఐగా పనిచేస్తూ ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయిన సీఐ ప్రమోద్‌కుమార్‌కు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సీతారాంరెడ్డి, ఏఎస్ఐలు బాల్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, టైటాస్,



సీఐ ప్రమోద్‌కుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

సిబ్బంది శ్రీను, శ్రీశైలం, శివకుమార్, రఘు, మహేశ్, శివారెడ్డి, భాను, ప్రవీణ్, పుష్పలత, సుజాత, శశిరేఖ, మల్లేశ్, శ్రీశైలం, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా రాములోరి కల్యాణం

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయంలో గణపతి, సరస్వతీ, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, సీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్షిక బ్రహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ నిర్మాణ దాత బస్వరాజ్ రాజమణి దంపతుల ఆధ్వర్యంలో సీతారామ చంద్ర స్వామి కల్యాణం వైభవంగా జరిగింది. బ్యాండు మేళాలతో పట్టువస్త్రాలు, తలంబ్రాలను గ్రామంలో ఊరేగించి, మంగళవాయిద్యాల నడుమ ఆలయంలోని కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించారు. అర్చకులు జ్ఞానేశ్వర్, హరీశ్ శాస్త్రీ, రామశర్మ, భువనేశ్వర్, శ్రీధర్ బృందం వేద మంత్రోచ్ఛారణల మధ్య రాములోరి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో



సీతారామచంద్ర స్వామి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మల్లేశ్‌గౌడ్, వెంకటేశ్, సంజీవ్ నాంపల్లి, ప్రేమ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, సురేశ్, క్యామ వెంకటేశ్, జ్ఞానేశ్వర్, మల్లప్ప, వినోద్, సంతోష్, మల్లేశ్, దిలీప్ భక్తులు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్

కందుకూరు: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, దావూద్‌గూడ, పెద్దమ్మతండాల్లో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను కాలగర్భంలో కలిపేలా ప్రయత్నం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానించేలా కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశ ప్రజలు గౌరవంగా జీవించాలంటే ఒక్క కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోడపు వెంకటేష్‌గౌడ్,



దావూద్‌గూడలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జగన్, వెంకటేష్, ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్, వి.బాబు, సీనియర్ నాయకులు పాండు, చిర్ర సాయిలు, సుజాత, శేఖర్‌రెడ్డి, బి.పాండురంగారెడ్డి, జె.బలరాం, రూప్లానాయక్, ఎస్.లచ్చానాయక్, బిచ్చానాయక్, జి.కుమార్, ఎస్.ప్రభాకర్, డి.నర్సింహ, ఎం.యాదగిరి, శేఖర్, ధన్‌రాజ్, బాలరాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

సీడీపీఓ వినీతాదేవి, ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిరేఖ

ఇబ్రహీంపట్నం: పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ వినీతాదేవి అన్నారు. పోషణపక్షం- 2025లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం అంగన్‌వాడీ- 1 కేంద్రంలో ఫుడ్ మేళాను నిర్వహించారు. ఆహార వైవిద్యం, చిరుధాన్యాల ఉపయోగాలు, పోషకాహారం గురించి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని సూచించారు. వారంలో రెండుసార్లు ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవడం ఎంతో లాభదాయకమన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిరేఖ అన్నారు. మండల పరిధి రావిచేడ్ గ్రామ పంచాయతీలోని 1,2,3 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు మద్దెలకుంటతండాలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన ఆహారం మనిషి జీవిత కాలాన్ని పెంచుతుందని తెలిపారు. కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ల మిశ్రమాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు, కిశోర బాలికలకు ఇది ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శబరి, అంగన్వాడీ ఉపాధ్యాయులు సజాత, వాణిశ్రీ, నస్రీన్ సుల్తానా, సువర్ణ, వాణిశ్రీ, ఆశ కార్యకర్త, అనిత, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఉన్నారు. కాగా.. ముద్విన్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళాదేవి ఆధ్వర్యంలో పోషణపక్షం నిర్వహించారు.



కడ్తాల్: కర్కల్‌పహాడ్‌లో మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరళాదేవి



ఇబ్రహీంపట్నం: పోషణ మేళాలో సీడీపీఓ వినీతాదేవి, బాలింతలు, పిల్లలు

రక్తహీనత నిర్మూలన, పోషకాహార ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు హంస, కిష్టమ్మ, సునీత మహిళలు పాల్గొన్నారు.